# స్కూల్ ఆఫ్ డిస్టెన్స్ లర్నింగ్ అండ్ కంటిన్యూయింగ్ ఎడ్యుకేషన్

కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్ 506 009 (T.S.)

నెం.2179/విపిసేవి/ఎస్‌డిఎల్‌సిఇ/కెయు/2020 తేది: 30-07-2020

## ప్రకటన

ప్రియమైన విద్యార్థిని, విద్యార్థులారా!

సార్వత్రిక విద్యా ప్రణాళిక క్రింద కాకతీయ విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న అండర్ గ్రాడ్యుయేట్ (బి.ఏ./బి.కాం.) ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం **2019-20 లో ముగించుకొని, ద్వితీయ మరియు తృతీయ సంవత్సరం 2020-21లో అడుగిడుతున్న మీ అందరికి అభినందనలు.**

మీ భవిష్యత్ విద్యా ప్రణాళికలో మీరు ఉన్నత విద్యను త్వరితగతిన ముగించుకొని మున్ముందుకు సాగుటకై, మీకు అందుబాటులో ఉండే విధంగా సంవత్సరము ఫీజు (పరీక్ష ఫీజుతో సహా) ఒకేసారి చెల్లించుటకు, తేదీలు, కాంటాక్ట్ క్లాసులు నిర్వహించే తేదీలు ఇందులో ఇవ్వడం జరిగింది. కావున వాటిని జాగ్రత్తగా చదివి అన్నింటిని గుర్తుంచుకొని సకాలంలో ఫీజులు చెల్లించి కేంద్ర కార్యాలయానికి పంపగలరని కోరడమైనది.

- సార్వత్రిక విద్యా ప్రణాళికలో బి.ఏ./బి.కాం చదువుతున్న విద్యార్థులకు డిటెన్షన్ సిస్టమ్ లేదు. కావున విద్యా సంవత్సరం నష్టపోయే అవకాశం లేదు. అందువలన మీరు **పరీక్షా ఫలితాలకై ఎదురు చూడకుండా పై తరగతికి వెళ్ళవచ్చును.**
- ఫలితాలు వచ్చిన తర్వాత ఉత్తీర్ణులు కాకపోయినా, వచ్చే విద్యా సంవత్సరంలో అడుగిడుతూ తప్పిపోయిన సబ్జెక్టులను సప్లమెంటరీ పరీక్షల్లో రాసుకొనే వీలు కలదు. కావున విద్యార్థులంతా ఈ సదుపాయమును వినియోగించుకొని ద్వితీయ మరియు తృతీయ సంవత్సర ఫీజులు ఈ క్రింద పేర్కొన్న విధంగా చెల్లించగలరు.

బి.ఏ./బి.కాం. ద్వితీయ సం॥ ఫీజు వివరములు

| కోర్సు | ద్వితీయ సం॥రం |
|---|---|
| **బి.ఏ. సం॥రం ఫీజు (పరీక్ష ఫీజుతో సహా)** | రూ. 3,100/- |
| **బికాం(జనరల్) సం॥రం ఫీజు (పరీక్ష ఫీజుతో సహా)** | రూ. 3,700/- |
| **బి.కాం. (కంప్యూటర్స్) సం॥రం ఫీజు (పరీక్ష ఫీజుతో సహా)** | రూ. 5,800/- |

పైన తెలిపిన ఫీజులలో ఎస్సీ/ఎస్టీలకు మరియు అన్ని వర్గాల నిరుద్యోగ స్త్రీలకు రూ.200/- రాయితీ ఇవ్వబడును.

**అలస్య రుసుము లేకుండా చివరి తేది : 30-09-2020**

(తిప్పి చూడుము ...)

**ఫీజు చెల్లించు విధానం** Onlne/Offline & SDLCE చాలాన్ ద్వారా అయినచో కేవలం SDLCEలో గల **State Bank of India (SBI) KU చాలాన్ కౌంటర్‌లో మాత్రమే ఫీజు చెల్లించవలయును.** (ఇతర బ్రాంచీలలో చెల్లించకూడదు) చెల్లించినచో అట్టి చాలాన్లు చెల్లవు. **DD ద్వారా అయినచో State Bank of India (SBI)** తీసుకున్న డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా (వరంగల్‌లో చెల్లింపు జరుగునట్లుగా) డైరెక్టర్, KU, వరంగల్ పేరున చెల్లించవలయును.

1. DD ద్వారా ఫీజు చెల్లించే వారు ఏ State Bank of India /Andhra Bank లో నైనా చెల్లించవలెను.
2. చాలాను ద్వారా చెల్లించే వారు SDLCE లో గల SBI KU చాలాన్ కౌంటర్ నందు ఫీజు చెల్లించి, దరఖాస్తు ఫారం మరియు **ఫీజు చెల్లించిన చాలాను (SDLCE కాపీ) తప్పనిసరిగా మీ స్టడీ సెంటర్ సంబంధిత కౌంటర్ నందు విధిగా అందజేయవలెను.** అలా అందజేయని యెడల SDLCE, KU బాధ్యత వహించదు.

**దరఖాస్తు ఫారంతో జతచేయవలసినవి**

1. **DD** అయినచో బ్యాంకువారు ఇచ్చిన **Original DD** జతచేయవలయును. **DD** వెనుక వైపు విద్యార్థి పూర్తి పేరు, అడ్మిషన్ నెంబర్, హాల్ టికెట్ నెంబర్, స్టడీ సెంటర్ పేరు, తప్పనిసరిగా వ్రాయవలెను.
2. **Challan** అయినచో **SDLCE Copy** అని వ్రాసియున్న చాలాను మాత్రమే జతచేయవలయును. **(xerox Challan చెల్లదు)**
3. ద్వితీయ/తృతీయ సం॥పు వార్షిక పరీక్ష ఫారంను పూర్తిగా నింపి, ఫోటో జతచేసి పంపించగలరు.
4. పూర్తి అడ్రస్ పిన్‌కోడ్‌తో సహా వ్రాసిన రెండు కవర్స్ (11" x 5") స్టాంపులు అతికించకుండా తప్పనిసరిగా జతచేయవలయును. సెల్ నెంబర్ తప్పనిసరిగా వ్రాయవలెను.

**పుస్తక పంపిణీ : Challan/DD కేంద్ర కార్యాలయం (SDLCE)లో అందజేసిన వారికి నేరుగా కోర్సు మెటీరియల్ SDLCE లో మాత్రమే అందజేయబడును. పోస్టు ద్వారా దరఖాస్తు పంపినచో మీ అధ్యయన కేంద్రంలోనే కోర్సు మెటీరియల్ విధిగా తీసుకోవాలి.** పోస్టు ద్వారా కోర్సు మెటీరియల్ పంపించడం జరుగదు. కావున కాంటాక్టు క్లాసులకు ప్రతి విద్యార్థి విధిగా హాజరై, కోర్సు మెటీరియల్‌ను స్వయంగా పొందండి.

**కాంటాక్టు క్లాసులు** : బి.ఏ./బి.కాం. (జనరల్ /కంప్యూటర్స్) ద్వితీయ మరియు తృతీయ సం॥ కాంటాక్టు తరగతులు ఆయా అధ్యయన కేంద్రాలలో విద్యార్థుల సంఖ్య, సమయానుకూలతను బట్టి జరుగుతాయి. తరగతుల నిర్వహణ తేదీలు స్టడీ సెంటర్ల ద్వారానే విద్యార్థులకు తెలుపబడును. ఈ తరగతులన్నీ ఫిబ్రవరి-2020లోగా పూర్తవుతాయి. మరిన్ని వివరాలకు సంబందిత స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్‌ను సంప్రదించగలరు.

ప్రతి ఆదివారం మరియు ప్రతి నెల రెండవ శనివారం కేంద్ర కార్యాలయమునకు సెలవు దినములు

"చివరి తేది వరకు వేచి చూడకండి - ఇచ్చిన తేదికంటే ముందుగానే ఫీజు చెల్లించి దరఖాస్తు ఫారం అందజేయండి"

**ATTENTION** చాలాన్ లేదా డిడి తేది 02-08-2020 నుండి మాత్రమే చెల్లించవలెను. ఫీజు చెల్లించే విషయంలో వేరును ఎవరికైనా ఇచ్చినచో SDLCE బాధ్యతవహించదు. ఈవిషయంలో ఎటువంటి ఫిర్యాదులు స్వీకరించబడవు

గమనిక : ఇతర వివరాలు వెబ్‌సైట్ నుండి పొందగలరు www.sdlceku.co.in

Ph.: 0870 - 2438877, 2438899; 2461481

ప్రొఫెసర్ జి. వీరన్న
సంచాలకులు